ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 01.09.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి సంబంధించిన మౌలిక వసతులు, ఇతర అభివృద్ధి ప్రాజెక్టుల గురించి కేంద్ర మంత్రులతో చర్చించేందుకు న్యూఢిల్లీ బయలుదేరి వెళ్లారు.

2. బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావుతో పాటు ఇతర పార్టీ నేతల అక్రమ గృహ నిర్బంధాలను కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.

3. కరీంనగర్ ఎంపీ ల్యాడ్స్ నిధుల్లో 94 శాతం సమర్ధవంతంగా ఖర్చయ్యాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

4. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను నిర్లక్ష్యం చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభ పక్ష ఉపనేత హరీష్ రావు విమర్శించారు.

**CM REVANTH:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం న్యూఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, రామ్మోహన్ నాయుడుస రాజ్ నాథ్ సింగ్ లతో సమావేశమవుతారు. మెట్రో రైలు విస్తరణ, మామ్నూర్ విమానాశ్రయం, రక్షణ రంగానికి సంబంధించిన భాగస్వామ్యాలతో సహా రాష్ట్రానికి చెందిన పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టులపై చర్చించనున్నారు. దీంతో పాటు రాష్ట్ర రాజకీయ వ్యవహారాలపై కాంగ్రెస్ అగ్ర నాయకత్వంతో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం కానున్నారు.

**DESK**

**CM REVANTH REDDY:**

హైదరాబాద్ ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్ గా తీర్చిదిద్దే ప్రతిపాదన అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా రూపు దిద్దుకుంటోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. లండన్, నార్త్ ఈస్టర్న్, హార్వర్డ్ వంటి ప్రముఖ విశ్వ విద్యాలయాలు ఇక్కడ తమ క్యాంపస్ లను ఏర్పాటు చేస్తున్నాయని అన్నారు. ఈ ప్రాజెక్ట్ యువతకు అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలు విద్యా, క్రీడలలో శిక్షణ అందించడంపై దృష్టి సారిస్తుందని పేర్కొన్నారు. పరిశోధనా, వృత్తి పరమైన విద్యలో ఈ నూతన భాగస్వామ్యం హైదరాబాద్ ను ప్రపంచంలోనే అగ్రగామి విద్యా కేంద్రంగా నిలబెట్టడమే లక్ష్యంగా పని చేస్తుందని ముఖ్యమంత్రి తెలియజేశారు.

DESK

**KISHAN REDDY:**

బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావుతో పాటు ఇతర సీనియర్ నేతల అక్రమ గృహ నిర్బంధాలను కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలు ప్రజాస్వామ్య విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెరవేర్చని ఎన్నికల హామీల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు , ప్రతిపక్షాలను అడ్డుకునేందుకు ప్రభుత్వం పోలీసు బలగాలను ఉపయోగిస్తోందని విమర్శించారు. బీజేపి ప్రతినిధులను సందర్శించకుండా నిరోధించే బదులు... పార్టీ కార్యాలయాలపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజకీయ బెదిరింపులకు భయపడేది లేదని , ప్రజల హక్కుల కోసం పార్టీ పోరాటం ఆగ దని ఆయన స్పష్టం చేశారు.

**DESK**

**BANDI SANJAY:**

ఎంపవర్డ్ ఇండియా చేసిన ఆరోపణలను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఖండిస్తూ... తమ పార్లమెంటరీ నియోజకవర్గానికి ఎంపీ ల్యాడ్స్ నిధులు సమర్థవంతంగా వినియోగంలో ఉన్నాయని స్పష్టం చేశారు. కరీంనగర్ ఎంపీ ల్యాడ్స్ నివేదిక గణాంకాలను వెల్లడిస్తూ , కేటాయించిన 17.50 కోట్లలో 94 శాతం నిధులు మంజూరై వివిధ

అభివృద్ధి పనులకు వెచ్చించినట్లు తెలిపారు. స్థానిక అవసరాలను తీర్చేందుకు ఎంపీలు సిఎస్ఆర్ నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

**DESK**

**GOVERNOR:**

తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆయనకు వేద ఆశీర్వచనం అందించారు. అధికారులు గవర్నర్ దంపతులకు శేష వస్త్రం, తీర్థ ప్రసాదాలు అందించారు.

DESK

**NGKL COLLECTOR:**

నాగర్ కర్నూల్ జిల్లాలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో చేపట్టిన భూముల రీ సర్వే పనులను పకడ్బందీగా , పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని మొలచింతలపల్లి గ్రామ శివారులో కొనసాగుతున్న భూముల రీ సర్వే పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.

PTC, NGKL

**HARISH:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను నిర్లక్ష్యం చేస్తూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్నా ప్రైవేట్ డిగ్రీ, పిజీ కళాశాలలను తీవ్ర ఆర్థిక సంక్షోభం లోకి నెట్టి వేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభ పక్ష ఉపనేత హరీష్ రావు విమర్శించారు. ఇప్పటికే 3 వందలకు పైగా కళాశాలలు మూత పడ్డాయని, దీనివల్ల గ్రామీణ, పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

DESK

**SANGAREDDY**

పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాలను సాధించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గ్రూప్ పరీక్షలు, ఆర్ఆర్బీ, బ్యాంకింగ్, పోలీస్ తదితర పోటీ పరీక్షలకు సంబంధించి ఐదు నెలల ఉచిత ఫౌండేషన్ శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

పిటిసి, సంగారెడ్డి

**CHADA VENKAT REDDY:**

కేంద్రం లోని నరేంద్రమోదీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు , కార్పొరేట్ శక్తులకు పట్టం కడుతుందని, ప్రజల సొమ్మును ప్రైవేటు వ్యక్తులకు ధారా దత్తం చేస్తుందని సీపీఐ జాతీయ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి ఆరోపించారు. కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాలనను నిరసిస్తూ మార్పు తప్పనిసరి అన్న నినాదంతో ఢిల్లీలో సిపిఐ ఆందోళనలు చేపడుతుందన్నారు.

PTC, KRMNR

**RAMCHANDER RAO:**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు గృహ నిర్బంధాన్ని, నల్గొండలో దాడికి గురైన పార్టీ శ్రేణులను పరామర్శించేందుకు వెళ్తున్న ఇతర నాయకుల ముందుస్తు అరెస్ట్ ను తెలంగాణ బీజేపీ తీవ్రంగా ఖండించింది. విపక్షాల నిరసనలను పోలీసులు అడ్డుకోవడం వల్ల ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లుతోందని రామచందర్ రావు ఆరోపించారు.

DESK

**EHS:**

నిమ్స్ ఆసుపత్రిలో ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ కౌంటర్లను మూసి వేస్తున్నారంటూ వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని నిమ్స్ యాజమాన్యం స్పష్టం చేసింది. నవీకరించబడిన మార్గ దర్శకాల ప్రకారం EHS, JHS లబ్ధికారులకు ఔట్ పేషంట్, ఇన్ పేషంట్ సేవలు పూర్తిగా అందుబాటులో ఉంటాయని, క్యాష్ లెస్ పద్ధతిలోనే వైద్యం అందుస్తున్నామని అధికారులు ధృవీకరించారు. వెల్ నెస్ సెంటర్ ద్వారా రిజిస్ట్రేషన్లు, కన్సల్ టేషన్లు సజావుగా

సాగుతున్నాయని, ప్రజలు ఇటువంటి పుకార్లను నమ్మవద్దని, లభ్యమయ్యే వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు.

DESK

**RAMACHANDER RAO:**

తెలంగాణలోని బీజేపీ నాయకులపై కాంగ్రెస్ కార్యకర్తలు జరిపిన దాడుల ఆరోపణల నేపథ్యంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు తో ఫోన్ లో సంభాషించారు. పార్టీ కార్యాలయంపై దాడితో పాటు నల్గొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి నివాసంపై జరిగిన దాడుల పరిణామాలను రామచందర్ వివరించారు.

DESK

**ANJANEYULU GOUD:**

రాహుల్ గాంధి ఎప్పుడూ ప్రజలతో మమేకమై ఉంటారని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ కొనియాడారు. అసెంబ్లీకి కేసీఆర్ తరచుగా గైర్హాజరవడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పండిందని ఆరోపించిన ఆయన కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం, రెసిడెన్సియల్ విద్య వంటి పథకాలపై బీఆర్ఎస్ నేతలు అసహనం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.

PTC, MDK

**BHATTI:**

విద్యుత్ శాఖ ఉద్యోగి శంకర్ రెడ్డి భార్య బోడా స్వాతికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. శంకర్ రెడ్డి అక్టోబర్ 2025న విధి నిర్వహణలో ఉండగా, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మరణించారు. కుటుంబ యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్న ఉప ముఖ్యమంత్రి పిల్లల చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

DESK

**IRCS:**

రాష్ట్రంలోని 30 ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖల పాలక మండలి ఎన్నికలు అక్టోబర్ 4న నిర్వహించనున్నారు. దీనికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఆమోదం తెలిపారు.

DESK

**TUMMALA:**

ప్రతిపాదిత కొత్తగూడెం విమానాశ్రయం కోసం 4 నుండి 5 ప్రత్యామ్నాయ స్థలాలను పరిశీలించేందుకు కేంద్ర సాంకేతిక బృందం ఈనెల 7వ తేదిన తెలంగాణలో పర్యటించనుంది.

DESK

**RS PRVAEEN:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచిత భాషను ఉపయోగిస్తున్నారని, ప్రజా నిధులను దుర్వినియోగం చేస్తున్నారని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రంగా విమర్శించారు.

DESK



**ECONOMIC GROWTH:** Highlighting India's impressive 7.8 percent economic growth, Prime Minister Narendra Modi attributed the success to the collective resolve of 140 crore citizens despite persistent global instability. He stressed that sustaining this momentum requires strengthening an "Atmanirbhar Bharat" through the adoption of indigenous products and local initiatives. To achieve the "Viksit Bharat" vision by 2047, the Prime Minister encouraged citizens to support "Made in India" goods while curtailing unnecessary gold purchases and foreign travel for weddings and holidays. NSD

**PM NARENDRAMODI:** Addressing the 26th Shanghai Cooperation Organisation Summit in Bishkek, Prime Minister Narendra Modi urged member states to dismantle terrorist financing, recruitment, and safe havens without double standards. Emphasizing that global conflicts must be resolved through dialogue rather than war, he reaffirmed India's support for trade and market connectivity while asserting that cross-border initiatives must strictly respect sovereignty and territorial integrity. Following the summit, leaders signed the Bishkek Declaration marking the SCO's 25th anniversary, along with resolutions to counter modern security threats. Additionally, Modi announced that India will host the first SCO Civilisation Dialogue Forum this year.

**CHIEF MINISTER REVANTH REDDY IN DELHI**

Telangana Chief Minister Revanth Reddy departed for a two-day visit to New Delhi. The Chief Minister will meet Union Ministers Manohar Lal Khattar, Ram Mohan Naidu, and Rajnath Singh to discuss key state development projects, including the Metro rail expansion, Mamnoor airport, and defense partnerships. Additionally, CM Revanth Reddy is slated to meet top Congress leadership regarding state political affairs.

**TUMMALA:**A central technical team will visit Telangana on September 7 to inspect four to five alternative sites for the proposed Kothagudem airport. Following a meeting between Union Civil Aviation Minister Ram Mohan Naidu and State Minister Tummala Nageswara Rao in New Delhi, the Union Minister promised further action once the team submits its feasibility report.

DESK

**N RAM CHANDER RAO** Exposing state government failures, the Telangana BJP unit strongly condemned the house arrest of its state president N. Ramchander Rao and the detention of several party leaders who attempted to visit attack-affected party members in Nalgonda. Rao alleged that democracy is under threat as police repeatedly foiled legitimate opposition activities. Meanwhile, BJLP Leader Alleti Maheshwar Reddy released a charge sheet labeling 1,000 days of Congress rule as a period of unfulfilled guarantees, administrative paralysis, and rising crime, specifically raising serious concerns over women's safety and targetings of opposition leaders.

Hyderabad



**KISHAN REDDY**; Strongly condemning the unlawful house arrests of BJP state president N. Ramchander Rao and other senior leaders, Union Minister G. Kishan Reddy termed the Telangana Congress government's actions anti-democratic. He criticized the administration for using police force to suppress opposition voices and distract from its unfulfilled election promises. Demanding action against those who attacked party offices instead of detaining visiting BJP delegates, he asserted that political intimidation will not deter the party's fight for public rights.

HYD

**RAMACHANDER RAO:** BJP National President Nitin Nabin inquired about alleged attacks by Congress workers on BJP leaders in Telangana during a phone call with N. Ramchander Rao. Rao detailed recent incidents, including attacks on the party office and Nalgonda District President Nagam Varshit Reddy's residence. Assuring national support, Nabin commended the state unit's resilience and urged continued protests. DESK

**NAGARKURNOOL COLLLECTOR:** Nagarkurnool District Collector Hemanta Keshav Patil instructed revenue officials to meticulously execute land re-survey operations transparently to resolve land disputes permanently. While inspecting ongoing survey works in Molachintalapalli village alongside officials, he mandated digitizing accurate survey details and generating digital village maps. He emphasized measuring boundaries carefully in the presence of farmers to avoid future disputes.

BREAK

**GOVERNOR:** Telangana Governor Shiv Pratap Shukla, along with his family, offered special prayers today to Lord Venkateswara in Tirumala and received Vedic blessings from the priests. Following the temple visit, where officials presented him with sacred prasadam, the Governor and his family also visited the Sri Brahmarshi Ashram and Sri Lakshmi Narayana Swamy Temple at Sri Siddheswara Theerth in Tirupati. DESK

**BANDI SANJAY KUMAR**: Refuting claims made by Empowered India, Union Minister of State for Home Affairs Bandi Sanjay Kumar clarified that MPLADS funds are being utilized effectively. Presenting statistics for the Karimnagar parliamentary constituency, he stated that 94% of the allocated ₹17.50 crore has been sanctioned or spent across various developmental works. Criticizing the report for ignoring procedural stages in fund execution, he reiterated that MPLADS allocations remain insufficient, prompting MPs to leverage CSR funds to address local needs. DESK

**HARISH:**Former Minister and BRS Party Deputy Floor Leader Harish Rao criticized Chief Minister Revanth Reddy for neglecting fee reimbursement dues, causing severe financial distress to private degree and PG colleges across Telangana. He noted that over 300 colleges have already closed, severely impacting rural and underprivileged students. Highlighting that nearly 10,000 crore rupees remain pending despite past manifesto promises, he demanded the immediate release of funds and warned of assembly disruptions if the dues are not cleared. DESK



**BHATTI VIKRAMARKA:**In a significant welfare gesture, Telangana Deputy Chief Minister Bhatti Vikramarka handed over a ₹1 crore accident insurance

cheque to Boda Swathi, the wife of deceased electricity employee Shankar Reddy. Shankar Reddy tragically lost his life to an electrical short circuit while on duty in October 2025. Enquiring about the family's well-being, the Deputy Chief Minister urged Swathi to prioritize her children's education, highlighting the government's commitment to providing financial security for power sector workers.

DESK

**EHS:**NIMS administration clarified that media reports claiming the closure of Employees Health Scheme (EHS) counters at the hospital are completely false. Officials confirmed that under updated guidelines, both outpatient and inpatient services remain fully accessible and cashless for EHS and JHS beneficiaries. Outpatient registrations and consultations continue seamlessly at the Wellness Centre, and authorities urged the public not to believe rumors and to utilize the available healthcare services without hesitation.

DESK

**R.S PRAVEEN KUMAR;** BRS General Secretary Dr. R.S. Praveen Kumar strongly criticized Chief Minister Revanth Reddy for using derogatory language, misusing public funds, and suppressing opposition voices. He condemned police bias and the imposition of Section 30 to block BRS rallies, warning partisan officers of accountability under a future BRS government.

DESK

**ANJANEYULU GOUD:** Critiqueing KCR's ongoing absence from the Assembly, Medak District Party President Anjaneyulu Goud praised Rahul Gandhi for consistently staying connected with the public. He accused the previous BRS government of rampant corruption, noting their dissatisfaction over Congress's welfare initiatives like free bus travel and residential education.

PTC-MEDAK

**IRCS:**Elections for the managing committees of 30 Indian Red Cross Society (IRCS) district branches in Telangana are set for October 4, following approval from State Governor Shiv Pratap Shukla. IRCS State Chairman M. Dana Kishore held a key meeting regarding election guidelines, announcing that final voter lists and schedules will reach district collectors within two days.

DESK

**CHADA VENKAT REDDY:**Addressing a press conference in Karimnagar, CPI National Secretary Chada Venkat Reddy criticized the Modi government's pro-corporate policies and announced a national protest in Delhi calling for change. While acknowledging Chief Minister Revanth Reddy's development efforts, he urged administrative accountability regarding corrupt staff and land issues, while rallying labor support for the upcoming AITUC state conferences.

PTC-KARIMNAGAR

**POSHAN MAAH:**Inaugurating the Central Bureau of Communication's five-day POSHAN MAAH–2026 exhibition at AV College, Rajya Sabha MP Dr. K. Laxman emphasized that true nation-building relies on nurturing healthy children. Highlighting government initiatives like Anganwadi digital tracking and school meal programs, he noted Telangana's progress in reducing child growth stunting. He urged youth to volunteer in combating anemia and malnutrition while promoting traditional millets, physical fitness, and entrepreneurship. PIB/CBC Additional Director General Shruti Patil added that the campaign utilizes traditional folk art forms like Oggukatha and Yakshaganam to deliver vital nutrition awareness to grassroots communities. The event was attended by college management and other officials

NSD

**HEAD LINES**

1.Prime Minister Narendra Modi attributed India's impressive 7.8 percent economic growth to the collective resolve of 140 crore citizens despite global instability.

2.Telangana Chief Minister Revanth Reddy departed for a two-day visit to New Delhi to discuss key state infrastructure and development projects with Union Ministers.

3.Union Minister G. Kishan Reddy strongly condemned the unlawful house arrests of Telangana BJP leaders and termed the Congress government's actions anti-democratic.

4.Union Minister of State for Home Affairs Bandi Sanjay Kumar refuted claims of fund underutilization by clarifying that 94 percent of Karimnagar's MPLADS allocation has been effectively spent.

ORDER:
7.8 PERCENT ECONOMIC GROWTH - PM NARENDRAMODI -CHIEF MINISTER REVANTH REDDY IN DELHI- TUMMALA- N RAM CHANDER RAO- KISHAN REDDY- RAMACHANDER RAO- RAMACHANDER RAO-

NAGARKURNOOL COLLLECTOR-GOVERNOR- BANDI SANJAY KUMAR-HARISH-BHATTI VIKRAMARKA-EHS-R.S PRAVEEN KUMAR-ANJANEYULU GOUD- IRCS- CHADA VENKAT REDDY- POSHAN MAAH